


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 54 శనివారం 22-02-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## మహిళలను కోటీశ్వరులను

# చేయడమే లక్ష్యం

## నియోజకవర్గానికో పెట్రోల్ బంక్ కేటాయిస్తా...

**- ఏటా రెండు చీరలు పంపిణీ చేస్తాం - నారాయణపేట జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**



**నారాయణపేట,ఫిబ్రవరి21:** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ఆలోచనగా చెప్పారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. నారాయణపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్‌ను రేవంత్ ప్రారంభించారు. మహిళలో ముఖాముఖీ మాట్లాడిన రేవంత్.. కోటి మంది మహిళలను మహిళా సంఘాల్లో చేర్చుతామని చెప్పారు. ఇందిరా మహిళా శక్తిలో 67 లక్షల మంది ఉన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. 1000 మెగావాట్ల సోలార్ పవర్ ను మహిళా సంఘాలకు అప్పగించాం. మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం. శిల్పారామం పక్కనే పెద్ద వ్యాపార కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత ఎదగాలి. గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలె. 1000 కోట్లతో మహిళా సమాఖ్య సభ్యులకు చీరలు ఇస్తాం. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలనే ఏడాదిలో రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. గత ప్రభుత్వం మామూలు చీరలు ఇచ్చేది..మేం నాణ్యమైన చీరలు ఇస్తాం అని రేవంత్ అన్నారు. రాష్ట్ర,కేంద్రం ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండాలి. ఎన్నికలప్పుడే రాజకీయాలు..మిగతా టైంలో అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక్కమహిళా సమాఖ్యకు పెట్రోల్ బంక్ ఇస్తాం అన్నారు. కోటి మంది మహిళలతో ఓఆర్ఆర్ దగ్గర భారీ ప్రదర్శన చేద్దాం రండి అని రేవంత్ పిలుపునిచ్చారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఏడాదికి రెండు చీరలు అందజేస్తామని ప్రకటించారు. నారాయణపేట జిల్లా పర్యటనలో భాగంగా అప్పక్‌పల్లెలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌ను సీఎం ప్రారంభించారు. అనంతరం మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళా సమాఖ్యలో మొత్తం 67లక్షల మంది ఉన్నారు. ఈ సభ్యులకు ఇకపై రూ. 1000 కోట్ల ఖర్చుతో ఏడాదికి రెండు మంచి చీరలు ఇస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. శిల్పారామం వద్ద మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ఏర్పాట్లు చేశాం. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంటును మహిళలు నిర్వహించబోతున్నారు.

తొలుత ప్రతి జిల్లాలో ఒక చోట ప్రభుత్వ భూముల్లో మహిళా సమాఖ్యలకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తాం. ఆ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక్కటైనా ఉండేలా చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో స్కూళ్ల నిర్వహణ బాగుండేలా మహిళలు చర్యలు తీసుకోవాలి. ఉపాధ్యాయులు లేకపోయినా, వసతులు సరిగా లేకపోయినా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లండి. నిధులు నేనిస్తా.. నిర్వహణ మీ చేతుల్లో ఉంటుంది. నిధులు ఇచ్చినా నిర్వహణ బాగాలేకపోతే ప్రయోజనం ఉండదు. గుడిని ఎంత పవిత్రంగా నిర్వహిస్తున్నామో బడి కూడా అలాగే నిర్వహించాలని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి, జూపల్లి, సీతక్క, దామోదర రాజనర్సింహ, సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

## భాష ఆధారంగా వివక్షకు యత్నం!

**'హిందీ'పై రాజకీయ రచ్చ నేపథ్యంలో మోదీ ఆరోపణలు**

**త్రిభాషా ఫార్ములా అమలు చేయాల్సిందేన్న కేంద్ర మంత్రి ప్రధాన్**




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21**

భాష ఆధారంగా వివక్ష చూపే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రధాని మోదీ శుక్రవారం అన్నారు. భారతీయ భాషల మధ్య ఎన్నడూ శత్రుత్వం లేదని, ఒకదానికొకటి ప్రభావితం చేసి, సుసంపన్నం చేసుకున్నాయని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా హిందీని బలవంతంగా రుద్దేందుకు కేంద్రం చూస్తున్నదనే రాజకీయ రచ్చ నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన 98వ అఖిల భారతీయ మరాఠి సాహిత్య సమ్మేళన్ ప్రారంభ కార్యక్రమాన్ని ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ అపోహలు, తప్పుడు అభిప్రాయాలకు దూరంగా ఉండి, అన్ని భాషలను స్వీకరించడం మన సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మరోవైపు రాజకీయ కారణాలతో జాతీయ విద్యావిధానం అమలు చేయకపోవడం సరైంది కాదని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. త్రిభాషా విధానాన్ని అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. దక్షిణాదిపై హిందీ భాషను రుద్దేందుకే ఈ సూత్రాన్ని ప్రవేశపెట్టారని, ఎన్‌ఈపీని అమలు చేస్తేనే సమగ్ర శిక్షా అభియాన్ నిధులు విడుదల చేస్తామనడం సరైంది కాదంటూ తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఇందుకు జవాబుగా ధర్మేంద్ర ప్రధాన్ శుక్రవారం స్టాలిన్‌కు సంధించిన లేఖలో త్రిభాషా ఫార్ములాకు, జాతీయ విద్యావిధానానికి అంతర్గత సంబంధం ఉందని స్పష్టం చేశారు. దీంతో ఈ ఫార్ములా పాటించని రాష్ట్రాలకు కేంద్ర నిధులు రావన్నది స్పష్టమవుతోంది!

**తేనెతుట్టెపై రాళ్లు విసరొద్దు: స్టాలిన్**

ప్రధాన్ వ్యాఖ్యలపై స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. తేనెతుట్టెపై రాళ్లు విసరొద్దని హెచ్చరించారు. తమిళ భాష, తమ రాష్ట్రం, ప్రజలకు హాని కలిగించే ఏ విధమైన కార్యకలాపాలను అనుమతించబోమని శుక్రవారం ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్పష్టం చేశారు. 'విద్యపై రాజకీయాలు చేస్తుంది ఎవరు? మీరా.. మేమా?' అని ప్రశ్నించారు. త్రిభాషా వి?ధానాన్ని అమలు చేస్తేనే కేంద్ర నిధులను విడుదల చేస్తామని చెప్పడం బ్లాక్‌మెయిల్ కాదా? అని నిలదీశారు.

## రైతులకు అందుబాటులో

# ఎరువులు

**యూరియా సరఫరాకు కేంద్రానికి తుమ్మల లేఖ**

**అధికారులతో పరిస్థితులపై సమీక్ష**



**హైదరాబాద్,ఫిబ్రవరి21:** రైతులకు ఎరువుల కొరత రాకుండా అందుబా టులో ఉంచాలని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఏయే ఎరువుల ఎంతెత అవసరమో స్టాక్ పెట్టుకోవాలన్నారు. అరాష్ట్రంలో ఎరువుల సరఫరా లభ్యతపై రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ సంచాలకులు మాట్లాడుతు, గత 5 సంవత్సరాల్లో అత్యధికంగా 2022–23 యాసంగిలో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడకం ఉన్నదని, దానిని ప్రామాణికంగా తీసుకొని, అంతకంటే ఎక్కువగా యూరియా అందుబాటులో ఉంచేటట్టు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 1 నుండి ఇప్పటిదాకా కేంద్రం నుండి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా ప్రణాళికలు ఇవ్వగా, కేవలము 6.73 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా కాబడినదని, ఇదే విషయాన్ని సీజన్ ఆరంభములో కూడా కేంద్రం ధృష్టికి తీసుకువెళ్లగా, మన రాష్ట్ర అవసరాలను పరిగణలోకి తీసుకొని ఎప్పటికప్పుడు సరఫరా చేసే బాధ్యత తమదని కేంద్రం నుండి భరోసా వచ్చినప్పటికి కేవలం ఫిబ్రవరి మాసములోనే 45 వేల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువగా రావడం జరిగిందని తెలిపారు. అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్1 న ప్రారంభనిల్వలు 3.08 లక్షల మెట్రిక్ టన్నులను జాగ్రత్తగా సరఫరా చేస్తు, రాష్ట్రం మొత్తం మీద రైతుల అవసరాలకు తగ్గట్టు ఇప్పటిదాకా సరఫరా చేయడం జరిగిందని, ఇకముందు కూడా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 1.30 లక్షల మెట్రిక్ టన్నులను అవసరాల మేరకు ఆయా జిల్లాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇదే సమయంలో మన రాష్ట్రానికి ఈ నెలలో రావాల్సిన యూరియాను వెంటనే ఇతర కంపెనీల ద్వారా సరఫరా చేయుటకు కేంద్ర రసాయనాలు ఎరువుల శాఖ మంత్రిని లేఖ ద్వారా తిరిగి కోరడం జరిగింది.

## చరిత్రను

## చెరిపేసుకున్నకున్న

# కెసిఆర్

2 లో..

- మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ 7లక్షల కోట్లు అప్పులపాలు
- ప్రత్యేక రాష్ట్ర పాలనలోనే బినామీ, ఫామ్ హౌస్ ల కల్చర్ కు పునాదులు
- తెలంగాణా సమాజం లో అడ్డగోలు ఆస్తిపరులతో కన్ఫ్యూషన్, ప్రమాదకర వాతావరణం..
- ఫక్తు రాజకీయం పేరున ఉద్యమ మౌలిక సూత్రన్ని వదిలేసి ,ఉద్యమ వ్యతి రేకులతో జతకట్టారు నీళ్లు, నిధులు, ఉద్యోగాల ట్యాగ్ లైన్ ను అవహేళన చేసారు.
- వంద ఏళ్లకుకూడా కోలుకోలేని ఆర్థిక విధ్వంసం చేశారు
- అన్ని వ్యవస్థలను అవినీతి మయం చేశాడు

" 60 ఏళ్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం అనన్య త్యాగాలతో సాగింది. ఉమ్మడి ఉద్వేగ భావనగా కొనసాగింది.. పరస్పర వ్యతిరేక బావాలు కలిగిన ఆర్ఎస్ఎస్ నుండి ఆర్ ఎస్ యు లు ప్రత్యేక రాష్ట్ర సాధానోద్యమం లో పాల్గొన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు సమస్త విద్యా కేంద్రాలు జై తెలంగాణ అన్నాయి, సాగరహారం మిలియన్ మార్చ్.సంసద్ యాత్ర వంటావార్పు రాస్తారోకోలు, ఫి కెటింగులు ధర్నాలు, ఉరి తాళ్లు, మంటల్లో కాలి పోయారు, రైళ్లకు ఎదురుగా పోయి ప్రాణాలర్పించారు లెక్కకు లేనన్ని ఆత్మ బలిదాన రూపాలు కొన సాగాయి.. తెలంగాణా భావజాల వ్యాప్తిలో అనేక మందికవులు కళాకారులు, ఉద్యమకారులు వలస పాలన తుపాకి తూటాలకు నేల కొరిగారు, షరీరాన్ని కండ కండాలుగా నరికి వేయ బడ్డారు,భరిగీసి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ మొదటి ముఖ్య మంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు కేవలం




తెలంగాణ అంటే తన కుటుంబం అనుకున్నాడు. అద్భుతమైన పాలన, అవసరం ఆవశ్యకతను వొదిలేసాడు, ఫక్తు రాజకియం పేరున ఉద్యమ వ్యతిరేకుల తో జత కట్టి తెలంగాణా ఉద్యమ ఆకాంక్షలు ఆలోచనను అవహేళన చేస్తూ.మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ ను 7లక్షల కోట్లు అప్పుల కుప్ప చేసాడు. 10ఏళ్ల ఆయన పాలన లో ప్రభుత్వం పథకాలు, ప్రాజెక్టుల పేరున తప్పుడు లెక్కలతో అక్రమ ఆస్తులు పోగేసు కున్నాడు.బినామి, ఫామ్ హౌస్ ల కల్చర్ తెచ్చారు తెచ్చాడు..ఆయన చరిత్ర పై ఆయనే ఉమ్మేసుకుని స్వయంకృత అపరాధానికి పాల్పడ్డాడు అనే ఆరోపణలు మూట గట్టుకున్నాడు",

తొలి సమయం, ప్రత్యేక ప్రతినిధి
మహబూబాబాద్ ఫిబ్రవరి20:

# చరిత్రను చెరిపేసుకున్న కున్న కెసిఆర్..

**మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ 7లక్షల కోట్లు అప్పులపాలు**

**ప్రత్యేక రాష్ట్ర పాలనలోనే బినామీ, ఫామ్ హౌస్ ల కల్చర్ కు పునాదులు,**

**తెలంగాణా సమాజం లో అడ్డగోలు ఆస్తిపరుల తో కన్ఫ్యూషన్, ప్రమాదకర వాతావరణం..**

**ఫక్తు రాజకీయం పేరున ఉద్యమ మౌలిక సూత్రన్ని వదిలేసి ,ఉద్యమ వ్యతి రేకులతో జతకట్టారు , నీళ్లు, నిధులు, ఉద్యోగాల ట్యాగ్ లైన్ ను అవహేళన చేసారు.**

**వంద ఏళ్లకుకూడా కోలుకోలేని ఆర్థిక విధ్వంసం చేశారు**

**అన్ని వ్యవస్థలను అవినీతి మయం చేశాడు**

తొలి సమయం, ప్రత్యేక ప్రతినిధి
మహబూబాబాద్ ఫిబ్రవరి20:
తెలంగాణ ప్రజల సోయితో ఇంటికి పంపించారు, మళ్ళీ కాలం చెల్లిన తెలంగాణ సెంటిమెంట్ తో ముందుకొస్తాను అని వ్యూహాలు రచిస్తే.. తెలంగాణ ప్రజల్లో టన్నులు టన్నులు గా ఉన్న చైతన్యం ముందు కెసిఆర్ టక్కరితనం హనుమంతుని ముందు కుప్పి గంతులుగా మిలిగిపోతారు అని ప్రజల్లో గూడుకట్టు కున్నది, 10ఏళ్ళు తెలంగాణ ప్రజలు అత్యంత సహనం ప్రదర్శించారు. ప్రతి పథకం వెనుక ఓటు బ్యాంక్ వ్యూహాలు, ప్రాజెక్టుల రిడిజైన్ పేరున డబ్బులు పోగేసుకోవడాన్ని గమనించారు, మాటల తూటాల మర్మం వెనుక మహనీయత ముసుగులో ఉన్న మామూలు మనిషి గా కెసిఆర్ ను తెలంగాణ సమాజం గమనించింది, అందుకే ఇంటికి పంపించారు



**ఒక పద్ధతి ప్రకారం, ఉద్యమాన్ని, తెలంగాణా గుర్తులను డిస్మెటల్ చేసారు**

తెలంగాణా రాష్ట్ర సమితి నుండి తెలంగాణా పదాన్ని తల్లి నుండి బిడ్డను వేరు చేసినట్లుగా బిఆర్ఎస్ గా మార్చారు. నీళ్ల నిధులు నియామకాలు ట్యాగ్ లైన్ ను ఇష్టా రాజ్యంగా మార్చుకొని అక్రమ ఆస్తులు పోగేసుకుని ఆర్థిక నేరాలకు పాల్పడి కేసులు ఎదురుకుంటున్నాడు.

**నీళ్ల విషయంలో ఘోరం తప్పిదం చేసిన కెసిఆర్**

కృష్ణా నది జలాల్లో 575 టీఎం సి ల నీళ్లు తెలంగాణా హక్కుగా ఉండేది కాని తెలంగాణా 299టీఎం సి లు సరిఊతుంది అని మిగిలిన నీళ్లు ఆంధ్ర మాజీ సి ఏం కు ఏకపక్షంగా రాసి ఇచ్చారు. 2లక్షల ఉద్యోగాలు ఇవ్వొద్దు అని ఎవరూ అనలేదు కాని చేతులు ఎత్తాడు, మొత్తం తెలంగాణా లో ప్రతిపక్షం అనే పదానికి చోటు లేకుండా ప్రతిపక్ష ఎమ్మెల్యే చేర్చుకున్నారు క్యాబినెట్ లేకుండా ఏండ్ల తరబడి నియంత పరిపాలన సాగించారు.ధరణి పేరున భూములచెర బట్టాడు, ల్యాండ్ గ్రాబింగ్, డ్రగ్స్ గంజాయి మైనింగ్, చీకటి వ్యాపారలు, హత్యానేరాలకు నియంత్రణ లేకుండా పోయింది.అక్రమ ఆస్తులు, బినామి కల్చర్, ఫామ్ హౌస్ కల్చర్ తో జనం లో కన్ఫ్యూషన్ వాతావరణం సృష్టించి వద్దురా కాంగ్రెస్ అన్న జనం మళ్ళీ కాంగ్రెస్ నే కోరుకునే తప్పని పరిస్థితి తీసుకుని రావడానికి కెసిఆర్ కారణం అని తెలిసిన జనం ఇంటికి పంపారు.. మళ్ళీ కాలం చెల్లిన తెలంగాణా సెంటిమెంట్ కు పదును అంటే తెలంగాణా జనం కెసిఆర్ ను నమ్మరు, ఆయన అంచనా వేసిన అంత అమాయకత్వం లో జనం లేరు అని గత ఓటమి ద్వారా తెలుసుకోవాలి అని జనం వాడి, నాడీ,అభిప్రాయంగా తెలుస్తోంది. "కాంగ్రెస్ ప్రభుత్వం నడువడం నల్లేరు మీది నడుక కాదు. అని తెలుసుకోవాల్సి ఉంటుంది ఉద్యమ రూపంగా, ఉన్న పరిస్థితులను చెప్పుకుంటూ అభివృద్ధికి అడుగులు వేయాలి కనుక పరుశమాటల తో గత పాలకులపై మీసాలు మెలివేయడం కూడదు. గత పాలకుల అవినీతి బాగోతం వెలికి తీయడం, శిక్షలు వేపించడం ప్రక్రియను వేగవంతం చేయడం పై ప్రజలకు స్పష్టతను వ్యక్తం చెయ్యాలి, లేకుంటే జనం అపసవ్య దిశలో నిర్ణయం తీసుకోకుండా జాగ్రత్త పడాలి"

" 60 ఏళ్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం అనన్య త్యాగాలతో సాగింది. ఉమ్మడి ఉద్వేగ భావనగా కొనసాగింది.. పరస్పర వ్యతిరేక బావాలు కలిగిన ఆర్ఎస్ఎస్ నుండి ఆర్ ఎస్ యు లు ప్రత్యేక రాష్ట్ర సాధానోద్యమం లో పాల్గొన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు సమస్త విద్యా కేంద్రాలు జై తెలంగాణ అన్నాయి, సాగరహారం మిలియన్ మార్చ్.సంసద్ యాత్ర వంటావార్పు రాస్తారోకోలు, ఫి కెటింగులు ధర్నాలు, ఉరి తాళ్లు, మంటల్లో కాలి పోయారు, రైళ్లకు ఎదురుగా పోయి ప్రాణాలర్పించారు లెక్కకు లేనన్ని ఆత్మ బలిదాన రూపాలు కొన సాగాయి.. తెలంగాణా భావజాల వ్యాప్తిలో అనేక మందికవులు కళాకారులు, ఉద్యమకారులు వలస పాలన తుపాకి తూటాలకు నేల కోరిగారు, షరీరాన్ని కండ కండాలుగా నరికి వేయ బడ్డారు,భరిగీసి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ మొదటి ముఖ్య మంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు కేవలం తెలంగాణ అంటే తన కుటుంబం అనుకున్నాడు. అద్భుతమైన పాలన, అవసరం ఆవశ్యకతను వొదిలేసాడు, ఫక్తు రాజకియం పేరున ఉద్యమ వ్యతిరేకుల తో జత కట్టి తెలంగాణా ఉద్యమ ఆకాంక్షలు ఆలోచనను అవహేళన చేస్తూ.మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ ను 7లక్షల కోట్లు అప్పుల కుప్ప చేసాడు. 10ఏళ్ల ఆయన పాలన లో ప్రభుత్వం పధకాలు, ప్రాజెక్టుల పేరున తప్పుడు లెక్కలతో అక్రమ ఆస్తులు పోగేసు కున్నాడు.బినామి, ఫామ్ హౌస్ ల కల్చర్ తెచ్చారు తెచ్చాడు..ఆయన చరిత్ర పై ఆయనే ఉమ్మేసుకుని స్వయంకృత అపరాధానికి పాల్పడ్డాడు అనే ఆరోపణలు మూట గట్టుకున్నాడు",

### టీఆర్9 టీవీ ని ప్రజల గొంతుకగా మార్చిన ధైర్యవంతుడు

# ఛానెల్ సీఎండీ తూర్పు రమేష్

**తొలిసమయం, హైదరాబాద్ ఫిబ్రవరి 21 :**
నిజం కోసం నిలిచే ప్రతి వేదిక వెనుక, ఒక దృఢమైన నాయకత్వం ఉంటుంది. అలాంటి నాయకత్వం టీఆర్9 టీవీ కి తూర్పు రమేష్ రూపంలో దక్కింది. ఆయన ఒక సాధారణమైన జర్నలిస్టుగా మొదలై, తన అసమానమైన కృషితో టీఆర్9 టీవీ ని ప్రజల మనసుల్లో నిలిచేలా తీర్చిదిద్దారు.




**జర్నలిజం పట్ల అపారమైన నిబద్ధత**

తూర్పు రమేష్ జర్నలిజాన్ని ఒక వృత్తిగా కాక, ఒక సమాజ సేవగా చూశారు. వార్తను కేవలం ఒక కథగా కాకుండా, ఒక మార్పుకు నాంది కలిగించే సాధనంగా భావించారు. ఆయన నాయకత్వంలో టీఆర్9 టీవీ అధికారానికి మోకాలడ్డే నిబద్ధతను ప్రదర్శించింది. అణగారిన గొంతులకు వేదికగా మారింది.

**వార్తలకు గుండె బలం - టీఆర్9 టీవీ మేనేజ్మెంట్**

ఒక ఛానల్ విజయవంతం కావాలంటే, అది కేవలం పెద్ద కథనాలు ప్రసారం చేయడం వల్ల కాదు. దాన్ని ముందుకు నడిపించే నాయకత్వం అవసరం. తూర్పు రమేష్ అలాంటి నాయకుడే. ఉద్యోగుల కష్టాన్ని అర్థం చేసుకునే వ్యక్తి. ప్రతి రిపోర్టర్ వెనుక ఆయన అండగా ఉంటారు. టీఆర్9 టీవీ ఉద్యోగులకు అతను కేవలం ఓ బాస్ కాదు, ఒక కుటుంబ సభ్యుడు.

**అధికారాన్ని ఎదుర్కొనే ధైర్యం**

టీఆర్9 టీవీ చాలా సందర్భాల్లో శక్తివంతమైన వర్గాలకు వ్యతిరేకంగా నిలబడింది. అధికార దుర్వినియోగాన్ని ఎండగట్టింది. ఆ బాధ్యత తీసుకున్న ప్రతి కథనానికి వెనుక రమేష్ నిర్ణయం ఉంది. "నిజం చెప్పడమే మా ధ్యేయం" అనే మాట ఆయన బలంగా నమ్మిన నినాదం.

**సమాజ మార్పుకు టీఆర్9 టీవీ పయనం**

ప్రతి కథనంతో ప్రజల మనసులను తాకేలా టీఆర్9 టీవీ ముందుకు సాగుతుంది. తూర్పు రమేష్ నాయకత్వంలో, ఈ ఛానల్ జననేతల గొంతుకగా మారింది. కేవలం వార్తలు చెప్పడం కాదు, సమాజం మారాలని, ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాడాలని టీఆర్9 టీవీ మద్దతిస్తోంది. తూర్పు రమేష్ ఒక వ్యక్తి కాదు, ఒక స్ఫూర్తి. టీఆర్9 టీవీ కేవలం ఒక ఛానల్ కాదు, ప్రజల గొంతు. నిజం కోసం ఆయన చేసిన యత్నాలు, చూపించిన మార్గదర్శకత్వం జర్నలిజం ప్రపంచానికి ఒక గుణపాఠంగా నిలుస్తుంది. నిజాన్ని నిర్భయంగా ప్రసారం చేసే ఈ ఛానల్ వెనుక ఉన్న మానవతా విలువలు, ధైర్యం %-% తూర్పు రమేష్ వారసత్వంగా నిలిచిపోతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తంరెడ్డి విజయం ఖాయం

**- బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్**

**- ప్రశ్నించే గొంతుక పులి సరోత్తంరెడ్డి - మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి**

**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఫిబ్రవరి. 21**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తంరెడ్డి విజయం ఖాయం అని బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ అన్నారు. శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలోని బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ బీజేపీ రాష్ట్ర నాయకులు అజ్మీరా సీతారాం నాయక్ పాల్గొని ఈ సందర్బంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ....శాసనమండలిలో ఉపాధ్యాయుల యొక్క సమస్యలను లేవనెత్తడానికి వాటి పరిష్కార మార్గాలను చూపడానికి ప్రశ్నించే గొంతుక అయినటువంటి పులి సర్వోత్తమ్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రా చారి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జవహర్ నాయక్, జినుకల కృష్ణారావు, గూగులోతూ స్వరూప, మండల ప్రధాన కార్యదర్శి లు తొటకూరి మధు, బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, కొట్టే శ్రీను, జాడి అశోక్, గుగులోత్ స్వామి నాయక్, మామిడి యాకయ్యా, పేనుక రామన్న, ఇద్దం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




## మాతృభాష దినోత్సవ వేడుకలు

**టీచర్స్ క్లబ్ అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో పలకలు బుక్స్ పంపిణీ**

తొర్రూరు తొలి సమయం
ఫిబ్రవరి 21



అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ దాట్ల పాఠశాలలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన విద్యార్థులకు తెలుగు ప్రాముఖ్యత ను వివరిస్తూ ,చింతల సురేష్ గారి ఆర్థిక,సహకారంతో విద్యార్థులకు తెలుగు కాఫీ రైటింగ్ బుక్స్ , పలకలను అందజేయడం జరిగింది . మరియు తెలుగు పదాలను విద్యార్థులకు నేర్పించడం జరిగింది. సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ గారు మాట్లాడుతూ అంతర్జాతీయ భాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ , విద్యార్థులకు తెలుగు భాష గొప్పదనాన్ని వివరిస్తూ, మాతృభాషలో బోధన జరిగినట్లయితే విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థనం చేసుకుంటారని, మాతృభాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. విద్యార్థులు మాతృభాషలోనే మాట్లాడాలని , మాతృభాష తల్లి లాంటిదని, దేశభాషలందు తెలుగు లెస్స అనే నా నుండిని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వి .సురేష్ కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న, క్లబ్ ప్రతినిధులు తోట రమేష్ , రామయ్య , ఉపాధ్యాయులు షేక్ పాషా, అనిత, రవీందర్ కవిత, అపర్ణ, అంగన్వాడి టీచర్ కమలమ్మ పాల్గొన్నారు.

## ఆర్మీ డిఫెన్స్ కాలేజీ విద్యార్థుల ఇబ్బందులు తీర్చండి

**మంత్రి పొంగులేటిని కోరిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 21:**
ఆర్మీ డిఫెన్స్ కాలేజీ భోనగిరి లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుతో కలిసి మంత్రి పొంగులేటి కి విద్యార్థుల తల్లితండ్రుల వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆర్మీ డిఫెన్స్ కాలేజీ గురించి ఎంతో గొప్పగా చెబుతుంటే విని పిల్లల్ని ఆ కళాశాలలో జాయిన్ చేశారని, రాష్ట్రంలోనే ఆదర్శంగా నడిపి ఇప్పుడు ఆకస్మికంగా కనీస మెనూ డైట్ కూడ అమలు చేయకుండా యూపీఎ క్లాసులు జరగక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, మూడు కాలేజీలను ఒకచోట నడుపుతున్నందున పిల్లలు తీవ్ర ఇబ్బందులకు, మనస్థాపానికి గురై చివరికి బలవన్మరణం చేసుకొనే పరిస్థితి వచ్చింది. కావున దయచేసి పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డిఫెన్స్ కాలేజీని మార్చాలని మంత్రి పొంగులేటి ని కలిసి విద్యార్థుల తల్లితండ్రులు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన మంత్రి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## రేగాను కలిసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు**
**రేగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా ను కలిసిన ముఖ్య నాయకులు**



తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 21:
అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు శుక్రవారం జిల్లా కేంద్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మాజీ విప్ మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ను అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలం ఉన్న రాజకీయ పరిస్థితులను ఇరువురు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారి ఇరువురు మాట్లాడుతూ.. త్వరలో బిఆర్ఎస్ పార్టీకి మంచి రోజులు రాబోతున్నాయని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు), గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, జిల్లా నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మేడా మోహన్ రావు, మండల ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరరావు, భూపతి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పాండ్ల అంజన్న రావు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ బిజెపి పార్టీకి తొత్త వ్యవహరిస్తున్నాడు

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీరామ్, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ విమర్శ**



**తొలిసమయం, ఇల్లందు ఫిబ్రవరి. 21.**
బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ బిజెపి పార్టీ కి తొత్తుగా వ్యవహరిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీరామ్, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ విమర్శించారు. శుక్రవారం వనపర్తి లో సిపిఐ జిల్లా నేత కళావతమ్మ నివాస గృహంలో విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీరామ్ మాట్లాడుతూ...కేసీఆర్కు సహకరిస్తే కమ్యూనిస్టులు త్యాగధనులు అవుతారు, లేకుంటే ఇతర పార్టీలకు తొత్తులు అవుతారా అని నిలదీశారు. కమ్యూనిస్టులపై చేసిన వ్యాఖ్యలను కేసీఆర్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కమ్యూనిస్టులను విమర్శించే నైతిక హక్కు కేసీఆర్కు లేదని ఇటీవల కమ్యూనిస్టులు కాంగ్రెస్ తొత్తుగా వ్యవహరిస్తున్నారని కెసిఆర్ వ్యాఖ్యానించటం దుర్మార్గమన్నారు. వ్యాఖ్యలను ఖండించారు. కమ్యూనిస్టులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు ప్రజల కోసం పోరాడుతారని గతంలో చెప్పిన కేసీఆర్ ఇప్పుడు మాట మార్చి కాంగ్రెస్కు తొత్తుగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించటం, కెసిఆర్ అహంకారం, అవకాశవాదానికి నిదర్శనం అన్నారు. గతంలో పార్లమెంటులో బిజెపి ప్రవేశపెట్టిన పలు బిల్లులకు కెసిఆర్ మద్దతు ఇచ్చారన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పరోక్షంగా బిజెపికి మద్దతు ఇచ్చారన్నారు. అందుకే 17 స్థానాల్లో పోటీ చేసిన ఒక్క ఎంపీ సీటు కూడా గెలవలేదన్నారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయటం లేదని ఇదంతా బిజెపికి లాభం చేకూర్చేందుకేనని ఆరోపించారు. లిక్కర్ స్కామ్ లో కుమార్తె కవితను రక్షించుకునేందుకే నన్నారు. ప్రతిపక్ష నేతగా ఉండి 14 నెలలుగా అసెంబ్లీకి రావటం లేదన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడటం లేదన్నారు. దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక పాలన పై, కేంద్రం ప్రవేశపెట్టిన ప్రజావ్యతిరేక బడ్జెట్ పై పల్లెత్తు మాట కూడా మాట్లాడలేదని, ఇది దేనికి సంకేతం అని ప్రశ్నించారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ అడ్రస్ లేకుండా గల్లంతు కావటం తథ్యమన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

# సీఎం గారూ కాస్త సమయం ఇవ్వండి...

**ఇప్పటికి నాలుగు సార్లు ప్రయత్నం చేశాను**

**సెక్రటేరియట్ కి వెళ్తే రానివ్వరు, ఇంటికి వెళ్తే రానివ్వరు**

**మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆవేదన**

**తొలిసమయం, ఇల్లందు. ఫిబ్రవరి. 21**
సీఎం గారూ కాస్త మీ సమయం ఇవ్వండి.. ప్రజా సమస్యలపై మాట్లాడాలి అంటూ ఓ మాజీ సీనియర్ ఎమ్మెల్యే కోరడం నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఐదుసార్లు సీపీఐ(ఎంఎల్)నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన అతి సాధారణ సీనియర్ నాయకుడు గుమ్మడి నరసయ్య గురించి మన అందరికీ తెలిసిందే. అయితే తన సొంత జిల్లా ఖమ్మంలోని కొన్ని ప్రజా సమస్యలు, పోడు భూములు, సీతారామ ప్రాజెక్టు, ఎత్తిపోతల పథకాల గురించి పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి చర్చించేందుకు ప్రయత్నిస్తే అధికారులు ఆ అవకాశం ఇవ్వడం లేదని ఆయన వాపోయాడు. ఇప్పటి వరకు 4 సార్లు తాను సీఎంను కలవడానికి వచ్చానని.. ముందుగా ఫోన్ చేస్తే రమ్మని చెబుతారని, తీరా ఇక్కడికి వచ్చాక మాత్రం గేటు లోపలికి కూడా అడుగు పెట్టనివ్వడం లేదంటూ ఆవేదన చెందాడు. తాజాగా గురువారం మరోసారి సీఎం రేవంత్ రెడ్డిని కలవడానికి వచ్చి, ఆయన ఇంటి ముందు ఎండలో నిలబడి గంటలు గంటలు ఎదురు చూశానని, అయినప్పటికీ ఆయనను కలిసే అవకాశం ఇవ్వలేదని అన్నాడు. కాగా గురువారం గుమ్మడి నరసయ్య సీఎం ఇంటిముందు ఎండలో నిలబడి ఎదురు చూస్తున్న ఫోటోలు సామాజిక మధ్యమాల్లో విపరీతంగా వైరల్ అయ్యాయి. కాగా 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ ఆస్తులు ఏమీ కూడగట్టుకోని అతి సాధారణ నాయకుడు గుమ్మడి నరసయ్య. ఇప్పటికీ ఆయన సైకిల్ మీద లేదంటే సాధారణ పౌరుల మాదిరిగా బస్సులో ప్రయాణాలు చేస్తుంటారు. ఆయనకు వచ్చే కొద్ది మొత్త, పెన్షన్ కూడా పార్టీ కార్యక్రమాలకు డొనేట్ చేస్తుంటారు. అటువంటి నేతకు అపాయింట్మెంట్



ఇవ్వకుండా గేట్ దగ్గర అడ్డుకుంటారా.. అని సోషల్ మీడియాలో పలువురు ప్రశ్నిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇవ్వక పోవడంపై మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సార్లు అఖిల పక్షం తో వెళితే కలవలేదని, ఇటీవల సీఎం ఇంటికి కలుద్దామని ఒక్కడినే వెళ్లినా.. అనుమతి లేదని, గేట్ వద్ద పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు.


# ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వెల్లడి**

**బ్యాలెట్ బాక్సుల తరలింపునకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు**

**కలెక్టర్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**





**తొలిసమయం, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఫిబ్రవరి 21**
ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం మరియు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో, నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్,రెవెన్యు అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ తో కలిసి సమీకృత జిల్లా సముదాయాల కార్యాలయం వీ.సీ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్సుల తరలింపు, పోస్టల్ బ్యాలెట్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలీసు బందోబస్తు, ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లకు కీలక సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులతో మాట్లాడుతూ, ఈ.సీ మార్గదర్శకాల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సదుపాయాలను సరిచూసుకోవాలని అన్నారు. షామియానాలు, తాగునీరు, వీల్ చైర్ వంటి వసతులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ ఏర్పాట్లపై చేపట్టిన చర్యల గురించి రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ రిసెప్షన్ సెంటర్ కు తరలించాలని సూచించారు. బ్యాలెట్ పత్రాలు దెబ్బతినకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని, పోలీసు బందోబస్తు మధ్యన వాటిని తరలించాలని, సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఓటింగ్ పూర్తి పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేవిధంగా విధులు నిర్వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ జరపాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో కొనసాగే ఓటింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓలు కృష్ణవేణి, గణేష్ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ వేడుకకు హజరైన డా.,ప్రమీల- రాంచందర్ నాయక్

**తొలి సమయం దంతాలపల్లి ఫిబ్రవరి 21**
దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడుపుగంటి అంజయ్య - సులోచన కుమార్తె శ్రీజ కు దంతాలపల్లి మండల కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హల్ లో నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డా.,రాంచందర్ నాయక్ సతీమణి శ్రీమతి డా.,ప్రమీల -రాంచందర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరైనారు.





ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల అధ్యక్షుడు ఏఎంసి తొర్రూర్ వైస్ చైర్మన్ భట్టు నాయక్ మండలనాయకులు ఫోన్సోటి బాలాజీ. నవీన్ రెడ్డి. కొడుపుగంటి హరికిష్ణ. బొడ్డుపల్లి వెంకన్న. మండల పార్టీ నాయకులు ,గ్రామ పార్టీ నాయకులు వల్లపు లింగమల్లు, సెగ్గెం యకన్న,దొనాల రవి,దుస్సా సతీష్ గంగరబొయిన సతీష్, ధర్మారాపు కిరణ్, ఆలువాల రాజశేఖర్,గుర్రం యశ్వంత్,వళ్లపు మహేష్,అలువాలా వంశీ, గొడిశాల నాగేష్,గోడిశాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## బిడిపిఎస్ సలీమ్ ఖాన్ ఆధ్వర్యంలో చీకటి కార్తీక్ కు ఘన సన్మానం



**తొలిసమయం, కొత్తగూడెం ఫిబ్రవరి 21:**
యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా గెలిచి ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన చీకటి కార్తిక్ ను కాంగ్రెస్ నాయకులు బిడిపిఎస్ అధినేత సలీమ్ ఖాన్ ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు సాధిక్, ఉమర్, అక్బర్, బాబుల్, అస్లాం, ఇస్మాయిల్ భాయ్ తదితరులు చీకటి కార్తీక్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్,**

**సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ డిమాండ్**

**తక్షణం ఐదుగురిని విధుల్లోకి తీసుకోవాలి**

**ప్రిన్సిపల్ వేధింపుపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలి**



**తొలిసమయం, ఇల్లందు ఫిబ్రవరి 21:**
మెడికల్ కాలేజీలో ఔట్సోర్సింగ్ మహిళా కార్మికుల పట్ల ప్రిన్సిపల్ అనుచిత వైఖరి పై ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఎండవేడికి స్పృహ తప్పి పడిపోయిన మహిళా కార్మికురాలు పి సుజాతను వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్మాట్లాడుతూ... వనపర్తి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న ఐదుగురు ఔట్సోర్సింగ్ మహిళా కార్మికులు పనిచేయడం లేదని నింద వేసి ప్రిన్సిపల్ విధులకు రానీయ లేదన్నారు. అబండాలు సరికాదని విధులలోకి వస్తామని ప్రాధేయపడిన కనికరించలేదన్నారు. కనికరించి పిలుస్తారేమోనని ఆసుపత్రి గేటు వద్ద ఎండలో వేసి చూసారన్నారు. పి సుజాత అనే మహిళా కార్మికురాలు ఎండ తీవ్రతకు స్పృహ తప్పి పడిపోగా అంబులెన్స్లో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. తమపై నిందలను జీర్ణించుకోలేక కన్నీరు మున్నీరుగా సుజాత విలపిస్తోందన్నారు. తక్షణం ఐదుగురిని విధుల్లోకి తీసుకోవాలని, ప్రిన్సిపల్ వేధింపుపై ఉన్నతాధికారులువిచారణ జరిపి చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కళాశాల వద్ద ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## పడగొట్టిన ప్రజాస్వామ్యం..

# తొడగొడుతోంది !

**తొలి సమయం హైదరాబాద్,**



చాలాకాలం తరవాత అంటే...పదేళ్ల తరవాత పార్లమెంటులో ప్రజాస్వామ్యం కనిపిస్తోంది. గతంలో లాగా ప్రధాని మోడీ కాలర్ ఎగరేసే పరిస్థితి లేదు. పూర్తిస్థాయి మెజార్టీ లేకపోవడంతో..చిన్నచూపు చూసిన నేతల ముందు మోకరిల్లక తప్పని పరిస్థితి ఏర్పడింది. అలాగే విపక్షం కూడా బలంగా ఉంది.దేశ ప్రజాస్వామ్యంలో ఇదో మార్పుగా చూడాలి. అందుకే పార్లమెంటులో చర్చలకు అవకాశం వస్తోంది. విపక్ష సభ్యులు స్వేచ్ఛగా తమ గళాన్ని వినిపిస్తున్నారు. స్పీకర్ ఓం బిర్లా కూడా విపక్ష సభ్యులకు గౌరవం ఇచ్చి వారిని చర్చలో పాల్గొనేలా చేస్తున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంలో భాగంగా విపక్షనేత రాహుల్, సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ యాదవ్ తదితరులు పార్లమెంటులో నిర్భయంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. అందులో తప్పులు తీసేస్తే..నిజాలు కూడా చాలా ఉన్నాయి. వారి విమర్శలను సూచనలుగా తీసుకుంటే ప్రజలకు మేలు కలుగుతుందని మోడీ గుర్తించాలి. పార్లమెంటులో ఈ పరిణామం ఇక బిజెపిలో కూడా రావాల్సి ఉంది. ఎందుకంటే బిజెపిలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. ఏ అంశంపైనా, తీసుకునే నిర్ణయంపైనా పార్టీలో చర్చించిన దాఖలాలు లేవు. గత పదేళ్లుగా నిరంకుశ విధానాలు సాగాయి. దేశం ఎటు పోతుందో ..ఏ నిర్ణయం తీసుకుంటున్నారో కూడా తెలియదు. ఎంతో హుందాగా, దేశం కోసం వాజ్‌పేయ్, అద్వానీ లాంటి వారు భారతీయ జనతా పార్టీని ఏర్పాటు చేసి,ప్రజల్లో కొత్త ఆశలను నింపారు. బిజెపిని ప్రజాస్వామ్య పార్టీగా, దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీగా తీర్చిదిద్దారు. కానీ వారి ఆశలు అడియాశలు అయ్యాయి. పెద్దలంతా తెరమరుగయ్యారు. పాతతరం నేతలకు ప్రవేశం లేకుండా చేశారు. ఒక క్రమపద్ధతిలో వారిని తప్పించారు. పార్టీలోనూ,పార్లమెంట్ లోనూ సీనియర్లు అన్న వాసన లేకుండా చేశారు. ఇప్పుడు పార్టీలో ఇద్దరి పెత్తనమే సాగుతోంది. అందుకే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కొరవడ్డది. చాయ్‌వాలాగా చెప్పుకుంటున్న మోడీ అధికారం చేపట్టిన తరవాత చేస్తున్న విన్యాసాలతో భారత ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. గత యూపిఏ ప్రభుత్వాన్ని గద్దె దింప, మోడీని అందలం ఎక్కించినందకు పదేళ్లుగా నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా గ్యాస్ ధరలు, జిఎస్టీ వాతలు చాలు.. ఈ దేశ ప్రజలు ఎంతగా దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారో చెప్పడానికి. ఇకపోతే నిరుద్యోగం ఎలాగూ పెరిగింది. ఉద్యోగ కల్పన లేదు. చివరకు ఆర్మీలో కూడా అగ్నివీర్ పథకం పేరుతో నాలుగేళ్ల సర్వీస్‌తో ఉద్యోగాల భర్తీ మొదల య్యింది. ఇంతకన్నా దారుణం ఉంటుందా అన్నద ఇచూడాలి. ఇకపోతే ఉద్యోగాల భర్తీ అన్నదే మర్చిపోయారు. సంస్థలను తెగనమ్మేయడం, బ్యాంకులను ముంచినోళ్లు దేశం దాటివెళ్లినా..చూస్తూ ఉండడం చూస్తున్నాం. ప్రజలు మామూలు బట్టలు కూడా కట్టుకోలేని దుస్థితిలో ఉంటే మోడీ మాత్రం ఖరీదైన సూట్లు వేస్తుంటారు. కట్టిన బట్ట మళ్లీ కట్టకుండా రంగురంగుల ఖరీదైన బట్టలు వేస్తున్నారు. చాయ్ అమ్మిన వ్యక్తి ఇంతగా ఎదిగనందుకు భారతీయ ప్రజలు ఆనందించాల్సిందే. అలా అందరూ ఎదిగితేనే మనదేశ జిడిపి, ఆర్థిక వ్యవస్థ బాగా ఎదిగినట్లుగా మోడీ ఎప్పుడు గుర్తిస్తారో చూడాలి. ఈ క్రమంలో పదేళ్ల కాలం గిర్రున తిరిగింది. అయోధ్య, 370 ఆర్టికల్ పేరు చెప్పి ఓట్లు అడిగినా ప్రజలు నమ్మలేదు. మోడీ పాలనలో నిజాయితీ లేదని గుర్తించారు. అందుకే అయోధ్యలోనూ ఓడించారు. ఇవన్నీ సత్యాలు. ఈ సత్యాలు మాట్లాడితే మోడీకి కోపం వస్తుంది. గత పదేళ్లలో విపక్షం గట్టిగా లేకపోవడం వల్ల వారిని గెంటివేసి పాలన చేశారు. ఇప్పుడా పరిస్థితి లేదు. భారత ప్రజాస్వామ్యం గొప్పదనం ఇప్పుడు కనిపిస్తోంది. గడచిన పదేళ్లలో నరేంద్ర మోడీ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపే అవకాశం వచ్చింది. రాష్ట్రపతి ప్రసంగంలో కనిపించిన అతిశయాలను ఎండగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఎన్నికల అనంతరం

ఏర్పడిన కొత్త ప్రభుత్వ విధానాలను వెల్లడించాల్సిన రాష్ట్రపతి ప్రసంగం సొంత డబ్బా కొట్టుకునేలాపాత చింతకాయ పచ్చడిలా సాగింది. నీట్ దోషులను శిక్షిస్తామనడం తప్ప కొత్త విషయమేమీ చెప్పలేదు. పేపర్ లీక్ దోషుల్లో ఇసుమంత భయం కూడా లేకుండా పాలన సాగుతోంది. ఇటీవలి ఎన్నికల్లో ప్రజలు ప్రధానమైనవిగా భావించిన అధిక ధరలు, పెరిగిన నిరుద్యోగం వంటి సమస్యలను వాటికి పరిష్కారాలను లేదా కనీస ఉపశమనం కల్పించడం గురించైనా ప్రస్తావించలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్న వైనాన్ని పదేపదే విమర్శిస్తున్నా వాటిగురించి ప్రస్తావించ కుండా ప్రభుత్వ సుపరిపాలన గురించి గొప్పలు చెప్పారు. ఎన్నికల్లో ముఖ్యంగా చర్చనీయాంశమైన అగ్నిపథ్ ఊసే ఎత్తలేదు. ముఖ్యమైన ఎలాంటి చర్చ లేకుండా గిలెటెన్ చేయడం, సభలో హోంమంత్రి వివరణ ఇవ్వాలని కోరినందుకు 140 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం వంటివన్నీ ఇక గతంలో చూశాం. గత పదేళ్లుగా దేశంలో మోడీ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న సంగతి వదిలేసి 1975 ఎమర్జెన్సీ గురించి రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు. పార్లమెంటు ఉభయ సభల్లో ఎలాంటి చర్చ లేకుండా ఆమోదింపజేసుకున్న అనేక చట్టాలు అమలులోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్ చట్టం ఇంకా ఆచరణకు రాకపోయినా మహిళా సాధికారతకు ఎంతగానో కృషి జరిగిందని చెప్పుకోవడం దారుణం. వ్యవసాయ చట్టాలను తేవడం, వదిలించుకోవడం కూడా జరిగింది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీలను తుంగలో తొక్కారు. అందుకే ప్రజలు గడచిన రెండు సాధారణ ఎన్నికలకు భిన్నంగా బిజెపికి సొంతంగా మెజార్టీని ఇవ్వలేదు. అయినా మోడీ-అమిత్ షా ద్వయం గతంలో మాదిరిగానే పాలన సాగించా లని ప్రయత్నిస్తున్నారు. అందుకే బీజేపీ వాళ్లు హిందువులే కాదని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్మొహమాటంగా అన్నారు. భయాన్ని, విద్వేషాన్ని, అబద్దాలను వ్యాపింపజేయడం హిందూధర్మం కాదని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో రాహుల్‌గాంధీ విపక్ష నేత హోదా లో తొలిసారిగా మాట్లాడారు. నిజంగా గతంలో ఇలా మాట్లాడే అవకాశం ఎవరికీ లేదు. ఇప్పుడు విపక్ష సభ్యులు మాట్లాడే అవకాశం తెచ్చుకున్నారు. అధికార కూటమితో తలపడేంతగా విపక్ష బలం పెరిగింది.

# డిజిటల్ అరెస్ట్‌లు..పారాహుషార్..!

**తొలి సమయం హైదరాబాద్,**

డిజిటల్ అరెస్ట్..ఇప్పుడీ భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి భూతంలా వెన్నాడుతోంది. అనేకులు మోసపోతున్నారు. బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇలాంటి ఫేక కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి. ఓ రకంగగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు. డిజిటల్ అరెస్ట్‌ల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయో గించవు. ఎవరైనా ఫోన్‌కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు. ఇటువంటి సందర్భాల్లో మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు. సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి. తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం, ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు. పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా, ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం. ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు. లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం, దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు. వైద్య చికిత్సల కోసమని, ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు, చట్టబద్ధమైన హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్‌ను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు. త్వరగా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు, ఫేక్ ఆన్‌లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి. పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళ్లు నైపుణ్యం సాధించారు. దేశంలో ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్‌టీ-ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది. భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్‌లైన్ కుంభకోణమని సీఈఆర్‌టీ-ఐఎన్ తెలిపింది. నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్‌టీ-ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది.'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ. 1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటిమోసపూరిత కాల్స్..బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్ అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు. మనకే ఆశ్చర్యం కలిగించేలా మీ సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత తమ ఆహార్యంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నామనే భ్రమ కల్పిస్తారు. వారెంతగా మిమ్మల్ని భయపెడతారంటే.. మనకుకు ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇప్పటికిప్పుడు తాము చెప్పినట్లు చేయకపోతే అరెస్టు తప్పదని మానసిక ఒత్తిడి తెస్తారు. దీంతో కొందరు భయంతో కష్టార్జితం మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారు. అందుకే అప్రమత్తంగగా ఉండాలి. ఒకవేళ నేరగాళ్ల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే బెదిరిపోవద్దు. వీలైతే స్క్రీన్‌షాట్ తీసి, కాల్‌ను రికార్డు చేయాలి. డిజిటల్ అరెస్టు అనేది మన చట్టాల్లో లేదు. అది ముమ్మాటికీ మోసం, వంచన, అబద్ధం. ఇలాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు అనే గుర్తించాలి. కాల్ చేసిన వారి గురించి అస్సుల పట్టించుకోవద్దు. ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగగవద్ద. సాధ్యమైనంత వరకు కాల్స్ కట్ చేయాలి.

# సత్వర న్యాయం.. చట్టాల లక్ష్యం కావాలి !



**తొలి సమయం హైదరాబాద్,**

బాధితులకు న్యాయం చేయడంతో పాటు..సత్వర న్యాయం మన చట్టాల లక్ష్యం కావాలి. పాలకులు వారి అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటున్న చట్టాలను కూడా చర్చించాలి. చట్టం ఎవరికైనా ఒక్కటే అన్న భావన ప్రజల్లో రావాలి. రాజకీయ నాయకులు చట్టాల నుంచి తప్పించుకోకుండా కఠిన చర్యలు తీసు కోవాలి. ఆ మేరకు చట్టాల అమలులో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఉదాహరణకు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పుడు పనులకు సంబంధించి విచారణలు వేగవంత కావాలి. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను పూర్తిగా సంస్కరించి భారతదేశానికి అనుగుణంగా చట్టాల రూపకల్పన జరగాలి. ఐపిసి, సిఆర్‌పిసిల స్థానంలో కొత్తగా తీసుకుని వచ్చిన చట్టాలను స్వాగతించాల్సిందే. ఓ రకంగా చెప్పాలంటే భారత న్యాయ వ్యవస్థలో నూతన అధ్యాయానికి తెరలేచింది. మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్‌ఎస్‌ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్‌ఏ) ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. జీరో ఎఫ్‌ఐఆర్, పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు, ఎస్సెమ్మెస్ లాంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్ల జారీ లాంటి అత్యాధునిక పద్ధతులు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థలోకి వచ్చాయి.. వీటిని తేవడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, భారతీయుల కోసం భారతీయులు ఈ చట్టాలను రూపొందించారు. దీంతో ఇక వలస పాలన నాటి నేర న్యాయచట్టాలు శాశ్వతంగా కనుమరుగుకానున్నాయి. కొత్త చట్టాల ఆత్మ, శరీరం, స్ఫూర్తి అంతా భారతీయమేనని తెలిపారు. ఈ కొత్త చట్టాల ప్రకారం.. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. ఇందుకు అనుగుణంగా ఖచ్చితంగా పనిచేయాల్సి ఉంటుంది. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి. వ్యవస్థీకృత నేరాలను, ఉగ్ర చర్యలను కొత్త చట్టాల్లో స్పష్టంగా నిర్వచించారు. రాజద్రోహం అనే పదాన్ని తొలగించారు. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు భంగం కలిగించే చర్యలను శిక్షార్హం చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం కొత్త అధ్యాయాన్ని చేర్చారు. కొత్త చట్టాల ప్రకారం.. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవశిక్ష పడనుంది. రద్దయిన ఐపీఎస్‌లో కొన్ని సెక్షన్లు సంక్లిష్టంగా ఉండేవి. ఏ నేరం ఏ సెక్షన్ కిందకు వస్తుందన్న విషయంలో కాస్త గందరగోళం ఉండేది. వాటిని ప్రస్తుతం సరళతరం చేశారు. భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ)లో 511 సెక్షన్లు ఉంటే భారతీయ న్యాయ సంహితలో ఆ సంఖ్యను 358కి కుదించారు. ఐపీసీలోని 6 నుంచి 52 సెక్షన్ల మధ్య ఉన్న పలు నిర్వచనా లను ఒక సెక్షన్ కిందకు తెచ్చారు. 18 సెక్షన్లను ఇప్పటికే రద్దు చేశారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడం, చిన్నారులపై సామూహిక అత్యాచారం, మూకదాడి తదితర నేరాలకు ఐపీసీలో ప్రత్యేకంగా సెక్షన్లు లేవు. దీంతో గందరగోళం ఏర్పడేది. భారతీయ న్యాయ సంహితలో ఆ లోటును పూడ్చారు. ఇందుకు సంబంధించి చట్టాలను రూపొందించారు. క్రిమినల్ కేసుల్లో దర్యాప్తు మరింత పకడ్బందీగా జరగడానికి వీలుగా తీవ్రమైన నేరాల్లో సాక్ష్యాల సేకరణకు ఫోరెన్సిక్ నిపుణులు సంఘటన స్థలాన్ని సందర్శించడాన్ని తప్పనిసరి చేశారు. దాదాపు 150 ఏళ్లుగా అమలులో ఉన్నచట్టాలకు పాతరేయడం ఓ మంచి పరిణామంగా చేయాలి. ఇందుకు అనుగుణంగా పోలీసులు, న్యాయస్థానాలను కూడ ఆసన్నద్ధం చేయాలి. ఇప్పటికే అనేక దశలుగా పోలీస్‌లకు శిక్షణ శిబిరాలు నిర్వహించారు. కంప్యూటర్ వ్యవస్థలో అవసరమైన మార్పులు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా దర్యాప్తు, న్యాయవిచారణ చేసేందుకు కొత్త చట్టాలు ఊతమిస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఫిర్యాదు అందిన 24 గంటల్లోగా ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలి. 14 రోజుల్లోగా దర్యాప్తు చేపట్టి కేసును కొలిక్కి తేవాలన్న ప్రాథమిక లక్ష్యం ఇందులో కనిపిస్తోంది. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి వాంగ్మూలా న్ని మహిళా మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయాల్సి ఉంటుంది. వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చాలి. బాధితులత ోపాటు నిందితులు కూడా ఎఫ్‌ఐఆర్ నకళ్లను ఉచితంగా పొందే వీలుంటుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు, ఛార్జిషీటు, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14 రోజుల్లోగా పొందవచ్చని కొత్త చట్టం పేర్కొంటోంది. ఇదే క్రమంలో కేసు విచారణలో అనవసర జాప్యాన్ని నివారించడానికి, సకాలంలో న్యాయం అందేలా చేయడానికి, న్యాయస్థానాలు కూడా గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేస్తాయి.సాక్షుల భద్రతను వారి సహకారాన్ని దృష్టిలో ఉంచుకుని, సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పని సరిగా అమలు చేయాల్సి ఉంటుంది. అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీస్‌లు నమోదు చేయాల్సి ఉంటుంది. మహిళలు, దివ్యాంగులు,దీర్ఘకాల వ్యాధిగ్రస్తులతో పాటు 15 ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్ల కంటే ఎక్కువ వయసు వారు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101